పేదలపెన్నిధి పండుగ సాయన్న

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- సాయన్న కుటుంబాన్ని ప్రభుత్వం గుర్తించాలి : ఎమ్మెల్సీ
- పాలమూరును పండుగ సాయన్న జిల్లాగా మార్చేందుకు కృషి : ఎమ్మెల్యేలు యెన్నం, వాకిటి

హన్వాడలో సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి


హన్వాడలో సాయన్న విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

హన్వాడ, జూలై 17: పేదల కడుపునింపిన పేదల దేవుడు పండుగ సాయన్న అని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న విగ్రహాన్ని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పండుగ సాయన్న సేవలను గుర్తించిందన్నారు. న్యాయవాది బెక్కం జనార్దన్ సాయన్న జీవిత చరిత్ర రాయడంతో ఆ పుస్తకాన్ని హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో విడుదల చేశామన్నారు. సాయన్న సమాధి నిర్మించి, పాలరాతితో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. మంత్రిగా ఉన్న తనహయాంలో ముదిరాజ్ భవనం కోసం రూ.3 కోట్లు మంజూరు చేశామని, నేటికీ ఆ పనులను ప్రారంభించలేదన్నారు. పేదల కోసం పనిచేసిన సాయన్నను మరిచిపోవద్దని సూచించారు. 70 ఏళ్ల అధికారంలో ఉన్న ఏ ఒక్క పార్టీ సాయన్న చరిత్రను బయటకు తీయలేదన్నారు. బడుగు, బలహీన వర్గాలపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మొద్దన్నారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పండుగ సాయన్న కుటుంబాన్ని గుర్తించి వారికి ఆర్థిక సాయంతోపాటు అన్నివిధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పేదల కోసం పనిచేసే ఏ వ్యక్తినీ ప్రజలు మరిచిపోలేరని అన్నారు. అలాగే ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీహరి మాట్లాడుతూ పండుగ సాయన్న జిల్లాగా పాలమూరును మార్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమాల్లో పండుగ సాయన్న ఉత్సవ కమిటీ అధ్యక్షుడు యాదయ్య, మాజీ మంత్రి పీ.చంద్రశేఖర్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, కాంగ్రెస్ నాయకులు నీలం మధు, మున్సిపల్ చైర్మన్ అనంద్‌గౌడ్, విండో చైర్మన్, వైస్ చైర్మన్లు వెంకటయ్య, కృష్ణయ్య గౌడ్, ఆయా పార్టీల మండల అధ్యక్షులు కరుణాకర్‌గౌడ్, మహేందర్, వెంకటయ్య, మాజీ ఎంపీపీ బాలరాజు పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, జూలై 17: పండుగ సాయన్న జయంతిని బుధవారం ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ని వాళులర్పించారు. కార్యక్రమం లో జిల్లా మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షుడు నర్సిము లు పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, జూలై 17: నవాబ్‌పేట బస్టాండ్ చౌరస్తాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరికల్‌లో ముదిరాజ్ మహాసభ, ముదిరాజ్ చైతన్య ఆధ్వర్యంలో పండుగ సాయన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు హరలింగం, నాయకులు అనంతయ్య, మాడెమోని నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, జూలై17: మండల కేంద్రంలో పండుగ సాయన్న జయంతి వేడుకలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సాయన్న చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో శివరామరాజు, ముద్దం రాము, అశోక్ పాల్గొన్నారు.

మరికల్‌లో నాయకులు ..

వైభవంగా తొలిఏకాదశి

- ఆలయాల్లో భక్తుల కిటకిట
- కురుమూర్తిస్వామికి లక్ష పుష్పార్చన

దేవరకద్ర, జూలై 17 : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో బుధవారం తొలిఏకాదశి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలన్నీ సుందరంగా ముస్తాబు చేశారు. మండల కేం ద్రంలోని ఈశ్వర వీరప్పయ్యస్వామి ఆ లయం, కన్యకా పరమేశ్వరీ ఆలయంతోపాటు లక్ష్మీపల్లి కనక దుర్గాదేవీ ఆలయంలో భక్తులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

కురుమూర్తిస్వామికి లక్షపుష్పార్చన

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), జూలై 17 : చిన్నచింతకుంట మండలంలోని అమ్మాపూర్ సమీపంలో కురుమూర్తిస్వామి ఆలయంలో బుధవారం తొలిఏకాదశి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఏకాదశికి భక్తులు భారీసంఖ్యలో కొండకు తరలివచ్చారు. కార్యక్రమాల్లో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారికి ఉదయం సుప్రభాతసేవ, పలురకాల పుష్పాలతో లక్షపుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి పలు ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు అఖండ భజనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

బాలానగర్, జూలై 17: తొలిఏకాదశి సందర్భంగా బుధవారం మండలంలోని వివిధ ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. మండల కేంద్రంలోని భవానీమాత, అయ్యప్పస్వామి, అభయాంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలు చేస్తున్న భక్తులు ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. ఉడిత్యాలలోని సీతారామచంద్రస్వామి, చిన్నరేవల్లి, మోతీగణపూర్ తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

మూసాపేటలో..

మూసాపేట, జూలై 17 : నియోజకవర్గ వ్యాప్తంగా తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తులు బుధవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఇష్టదైవాలకు పూజలుచేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆలయాల్లో పూజలు

కృష్ణ, జూలై 17: తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి, యాగవేంద్ర, పార్వతీ పరమేశ్వర తదితర ఆలయాలను వేకువజాము నుంచే భక్తులు సందర్శించి పూజలు చేశారు. అలాగే అఖిలపక్ష నాయకులు ఆలయాలను దర్శించుకొన్నారు.

నారాయణపేటలో

నారాయణపేట రూరల్, జూలై 17: తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రధానాలయాల్లో తెల్లవారుజామున ఆలయాలను శుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేటలోని పాండురంగ విఠోభారుక్మిణి ఆలయంలో ఎస్ఎస్‌కే ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చందూలాల్ నారాయణరావు పాల్గొన్నారు.

జడ్చర్ల గంగాపూర్ లక్ష్మీ చెన్నకేశవస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

సీసీకుంట : కురుమూర్తిస్వామికి పుష్పార్చన చేస్తున్న భక్తులు

జడ్చర్లలో ఘనంగా తొలిఏకాదశి

జడ్చర్ల, జూలై 17: జడ్చర్ల మండలం, మున్సిపాలిటీలోని వేంకటేశ్వస్వామి ఆలయంలో తొలిఏకాదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. సాయినగర్ కాలనీలోని సకలదేవతల ఆలయంలోని శివాలయంలో, రంగనాయక స్వామి ఆలయం, సత్యనారాయణస్వామి, భాగేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మండలంలోని గంగాపూర్‌లోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

మన్యంకొండలో భక్తుల బారులు

పాలమూరు,జూలై17: మన్యంకొండలోని లక్ష్మివెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు బుధవారం తొలిఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారికి సుప్రభాతసేవ, అలంకరణ పూజవైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్, పాల్గొన్నారు.

పాండురంగస్వామికి ఎమ్మెల్యే పూజలు

పాలమూరు, జూలై17: తొలిఏకాదశి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బండ్లగేరిలో రుక్మిణీ పాండురంగస్వామి ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శాంతన్న యాదవ్, సిరాజ్‌ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్, లక్ష్మయ్య, చిన్న, రఘు, ఆనంద్‌కుమార్, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో


మూసాపేటలో పూజలు చేస్తున్న భక్తులు

మన్యంకొండలో స్వామి వారి సేవలో భక్తులు

సున్నిత అంశాలపై సంయమనం పాటించాలి

- పేట డీఎస్పీ లింగయ్య

మక్తల్, జూలై 17: సున్నితమైన అంశాలపై అన్నివర్గాల వారు సంయమనం పాటించినప్పుడే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని డీఎస్పీ లింగయ్య అన్నారు. బుధవారం మక్తల్ పో లీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మక్తల్ మున్సిపాలిటీలోనిఈశ్వరాలయం స్థలంలో సతీశ్‌రెడ్డి అనేవ్యక్తి వినాయక విగ్రహాల తయారీ కోసం షెడ్డు వేసుకొని విగ్రహాలను తయారు చేస్తున్నాడు. మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు 10వినాయక విగ్రహాలను ధ్వంసం చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ విచారణలో దోషులెవరనేది గుర్తిస్తామన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

యానగుందికి ప్రత్యేక బస్సులు నడపాలి

డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

నారాయణపేట టౌన్, జూలై 17: ఈనెల 21న ఆషాఢ శుద్ధ గురుపౌర్ణమి రోజున మాణికేశ్వరీమాత 91వ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న సందర్భంగా యానగుందికి (సూర్య నంది క్షేత్రానికి) ప్రత్యేక బస్సులు నడపాలని ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు వాల్వేకర్ నికేతన్ కోరారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ లక్ష్మీసుధకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సీతారాములు, దశరథ తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల డిమాండ్లు నెరవేర్చాలి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మాగనూర్, జూలై 17: మాగనూరు, కృష్ణ ఉమ్మడి మండల ప్రభుత్వ దవాఖానలో పనిచేస్తున్న ఆశ కార్యకర్తల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఆంజనేయులు అన్నారు. వారి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సూపర్వైజర్ వెంకటేశ్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కృష్ణవేణి, ఆశమ్మ, నరసమ్మ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గౌరవనీయ ప్రిన్సిపాల్ ఫ్యామిలీ కోర్టు జడ్జి న్యాయస్థానం నందు ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ ఆఫ్ ఫ్యామిలీ కోర్ట్స్, పురాన హవేలి, హైదరాబాద్
I.A.No: 827 of 2024 in O.P.No. 1520 OF 2021
దిగువతెలిపినవారి మధ్య:-
శ్రీమతి కుమ్మరి కవిత ... పిటిషనర్/రెస్పాండెంట్ నెం.1
మరియు
కుమ్మరి రాఘువేందర్ మరియు వేరొకరు ..రెస్పాండెంట్స్
కుమ్మరి రాఘువేందర్ S/o బాలయ్య, వయస్సు: 39 సం.లు., వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, R/o దోనూర్ గ్రామం, మిడ్జిల్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, ప్రస్తుతం R/o ఇం.నెం.8-3-229/ఇ/64/ఎ, వెంకటగిరి, హనుమాన్ టెంపుల్ సమీపాన, యూసుఫ్‌గూడ, హైదరాబాద్.
పైన తెలిపిన పిటిషనర్ గౌరవనీయ ప్రిన్సిపాల్ ఫ్యామిలీ కోర్టు జడ్జి, ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ ఆఫ్ ఫ్యామిలీ కోర్ట్స్, పురాన హవేలి, హైదరాబాద్ వారి న్యాయ స్థానం నందు O.P.No.1520 OF 2021 లోని 21-04-2022 వ తేదీ నాటి ఎక్స్‌పార్టీ ఉత్తర్వు మరియు డిక్రీని ప్రక్కన పెట్టవల్సిందిగా ప్రార్థిస్తూ I.A.No.827 of 2024 దాఖలు చేశారు. పైన తెలిపిన పిటిషన్ మీ హాజరు మరియు ప్రతివాదము నిమిత్తం 26-07-2024 కు వాయిదా వేయబడిందని గమనించగలరు.
కావున, మీరు గౌరవనీయ ప్రిన్సిపాల్ ఫ్యామిలీ కోర్టు జడ్జి, ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ ఆఫ్ ఫ్యామిలీ కోర్ట్స్, పురాన హవేలి, హైదరాబాద్ వారి సమక్షంలో 26-07-2024, ఉ॥10-30 గం.లకు స్వయంగా లేదా మీ అడ్వొకేట్ ద్వారా హాజరయి మీ ప్రతివాదాన్ని దాఖలు చేయవలెను. లేనిచో, సదరు విషయం మీ పరోక్షంలో నిర్ణయించబడును.
(న్యాయస్థానం యొక్క ఉత్తర్వు మేరకు)
సం/- కె.వెంకటేష్ గుప్తా, అడ్వొకేట్,
ప్లాట్ నెం.309, ఇం.నెం.: 1-1-365/ఎ, సిద్ధంశెట్టి హిమసాయి హైట్స్, స్ట్రీట్ నెం.6. జవహర్‌నగర్, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్, హైదరాబాద్ - 500020, ఫోన్ నెం. 9885808021

ప్రకటన
సమస్త ప్రజలకు మనవి చేయడం ఏమనగా, న్యాయ సలహాదారుగా యున్న శ్రీ రామ్ రాఘువేంద్ర బిట్టి కంపెని వారి కేసు నందు ఫైలు చేయుటకు ఈ క్రింది రిజిస్టర్ ప్లాటు విక్రయ దస్తావేజులు జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు దగ్గర పడిపోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. ఇట్టి దస్తావేజులు ఎవరికైన దొరికినచో దయచేసి ఈ క్రింది వకీలు గారికి ఇవ్వగలరు. లేక సెల్ ఫోన్ నెం.9000002415 కు ఫోన్ చేసిన సరే. దస్తావేజులు
(1) సేల్ డీడ్ నెం. 5267/18
(2) సేల్ డీడ్ నెం. 657/19
పై రెండు కూడ శ్రీ మాకం శేఖర్ తండ్రి మాకం సాయిలు, గ్రా॥ గట్టు తుమెన్, నాగర్‌కర్నూల్ జిల్లా గారికి సంబంధించినవి. కావున అందరికి మనవి.
తేది:16-07-2024
మహబూబ్‌నగర్
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
OLD AGE HOME
★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కార్మికున్ని ఆదుకోవాలి

క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న బాల్‌రాం

నారాయణపేట టౌన్, జూలై 17: దామరగిద్దలో భవన నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన మద్దెల్‌బీడ్ గ్రామానికి చెందిన కృష్ణకు, మెరుగైన వైద్యం అందించి తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ మండలి ద్వారా ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణంలోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్న కృష్ణను ఆయన పరామర్శించారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ నుంచి అందించే గుర్తింపుకార్డుతో సంబంధం లేకుండా ఆదుకోవాలని కోరారు. నాయకులు తిమ్మప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి పరామర్శించిన వారిలో ఉన్నారు.

న్యాయవాద వృత్తి పవిత్రమైనది

న్యాయవాదులను సన్మానిస్తున్న దృశ్యం

నారాయణపేట, జూలై 17: సమాజంలో న్యాయం కోసం నిరంతరం కృషి చేసే న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎస్సీ బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం ఎస్సీ బాలు అభిమాన సంఘం ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాదులు నాగూరావు నామాజీ, ప్రవీణ్ కుమార్ నామాజీలను శాలువాతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.

ఐటీఐ కౌన్సెలింగ్ గడువు పొడిగింపు

పాలమూరు, జూలై17: ఐటీఐ కోర్సుల్లో ప్రవేశానికి 2వ విడత కౌ న్సెలింగ్ గడువు ఈనెల 21వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ శాం తయ్య తెలిపారు. ఆసక్తి గల పది, 8వతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు https://iti.telan gana.gov.in లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆగస్టు 1, 2024 నాటికి 14ఏండ్లు నిండిన విద్యార్థులు దరఖాస్తులకు అర్హులన్నారు.

నేడు సంబురాలు నిర్వహించాలి : కలెక్టర్

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 17: రైతు రుణమాఫీకి సంబంధించి గురువారం రైతులతో సంబురాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ శాఖాధికారులను కలెక్టర్ విజయేందిరబోయి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి అధికారులతో ఆమె వెబెక్స్‌లో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం రూ.2 లక్షలలోపు రుణాలు తీసుకున్న రైతులకు మాఫీ ప్రకటించిందని, ఇందులో భాగంగా ముందుగా రూ.లక్ష లోపు రుణం మాఫీ చేయనున్నట్లు తెలిపారు. రైతుల వివరాలన్నీ వ్యవసాయ అధికారులు నేరుగా కలెక్టర్‌కు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 16మండలాల్లోని అన్ని రైతువేదికల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఏకలవ్యుడు స్ఫూర్తి ప్రదాత

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 17: ఏకలవ్యుడు స్ఫూర్తి ప్రదాత అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నా రు. బుధవారం జిల్లాకేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్ట్‌లో తెలంగాణ ఎరుకలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏకలవ్యుడు జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి హాజరై, విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, బాలయ్య, సంజీవ్ ముదిరాజ్, వినోద్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గురుభక్తిని చాటిన ఏకలవ్యుడు : ఎంపీ డీకే అరుణ

గురువు కోరిక మేరకు ఏకలవ్యుడు తన చేతి బొటన వేలిని కోసి గురుదక్షిణగా సమర్పించి గురుభక్తిని చాటిన మహనీయుడని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. బుధవారం ఏకలవ్యుడు జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్ట్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ని వాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏకలవ్యుడి విలువిద్య స్ఫూర్తితో నేటి యువత ముందుకుసాగాలన్నారు.

ఏకలవ్యుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీకే అరుణ

ఘనంగా ఏకలవ్య జయంతి

నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యేలు

మక్తల్, జూలై 17: ఏకలవ్య జయంతిని పురస్కరించుకొని బుధవారం మక్తల్ పట్టణంలోని యాదవనగర్‌లో ఏకలవ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించామని మున్సిపల్ కౌన్సిలర్ మొగులప్ప తెలిపారు. కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ ఎరుకల సంఘం నాయకులు వెంకటయ్య, కర్ణ వెంకటప్ప, మొగులప్ప, నాగరాజు, లారెన్స్, భీమేశ్, ఆశప్ప, హనుమంతు, గోపాల్, వెంకటేశ్, శరణప్ప తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

ఊట్కూర్‌లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం ..

మహబూబ్‌నగర్ : పాతపాలమూరులో పీర్ల ఊరేగింపు

దేవరకద్ర, జూలై 17 : మండల కేంద్రంతో పాటు మండలంలోని గోపన్‌పల్లి, జీన్గురాల, డోకూర్, గూరకొండ, లక్ష్మీపల్లి, గుడిబండ, బస్వాపూర్, కోయిల్‌సాగర్, పెద్దరాజమూర్, కోయిల్‌సాగర్ తదితర గ్రామాల్లో బుధవారం మొహర్రం ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. పీర్ల మజీదు నుంచి గ్రామ పురవీధుల గుండా పీర్లను ఊరేగించారు.

మిడ్జిల్ మండలంలో..

మిడ్జిల్, జూలై 17: మండల కేంద్రంతో పాటు బోయిన్‌పల్లి, వా డ్యాల్, కొత్తపల్లి, తదితర గ్రామాల్లో కులమతాలకతీతంగా మొహర్రం జరుపుకున్నారు. పీర్లకు భక్తులు పూలు, దట్టీ లు సమర్పించారు.

పీర్ల మజీదును దర్శించుకున్న చిట్టెం

ఊట్కూర్, జూలై 17: మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రం వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన మండల కేంద్రంలో డప్పులతో ఊరేగింపుగా వెళ్లి పీర్ల మజీదును దర్శించుకుని నైవేద్యం సమర్పించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, జూలై 17: మొహర్రం పండుగను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం మద్వార్, తీలేరు నుంచి పీర్లు మరికల్ చేరుకున్నాయి. మరికల్ ఆయా గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు.

ఘనంగా మొహర్రం

పాలమూరు, జూలై 17: మహబూబ్‌నగర్‌లో మొహర్రం ఉ త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాతపాలమూరులో పీర్ల మసీదు నుంచి ఊరేగింపును వన్‌టౌన్ వరకు నిర్వహించారు.

నవాబుపేటలో..

నవాబ్‌పేట, జూలై17: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాల్గొన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, జూలై 17 : మండల వ్యాప్తంగా మొహర్రం ఘనంగా నిర్వహించారు. బుధవారం మతాలకు అతీతంగా పీర్లను పూజించారు. కప్పెట, కొత్తమొల్గర, తాటిపర్తి, వెల్కిచర్ల, తాటికొండ గ్రామాల్లో పీర్లను ఊరేగింపు తీశారు. సాధిక్ పాల్గొన్నారు.

పేటలో అలయ్ ఆడుతున్న యువకులు

జడ్చర్లలో పీర్ల ఊరేగింపు

నవాబ్‌పేటలో

భూత్పూర్‌లో పీర్ల ఊరేగింపు

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

దేవరకద్ర రూరల్ (చిన్న చింతకుంట), జూలై 17 : నియోజకవర్గంలోని ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్‌లో ఎమ్మెల్యే నివాసంలో కౌకుంట్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 8మంది లబ్ధిదారులకు తాసీల్దార్ ఎల్లన్నతో కలిసి కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, అన్ని గ్రామాల్లోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

అభివృద్ధిని స్వాగతించాలి

బాలానగర్, జూలై 17: జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని మండలంలోని బీఆర్ఎస్ నాయకులు స్వాగతించాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్ విలేకరులతో మాట్లాడుతూ చిన్నరేవల్లి నుంచి బాలానగర్‌కు పాదయాత్ర చేసిన అనిరుధ్‌రెడ్డి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా బాలానగర్ నుంచి గంగాపూర్ వరకు రహదారి నిర్మాణంకోసం నిధులు మంజూరు చేయించి, మంత్రులతో కలిసి పనులకు శంకుస్థాపన చేస్తే మండలంలోని బీఆర్ఎస్ నాయకులు సొమ్మొకడిది.. సోకొకడిది అంటూ విమర్శలు చేయడం సరికాదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. వెంకట్‌నాయక్, మల్లారెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

దామరగిద్ద, జూలై 17: రేవంత్‌రెడ్డి ప్రభుత్వం షరతులు లేకుండా ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ మండలాధ్యక్షుడు మల్లికార్జున్ బుధవారం ప్రకటనలో కోరారు. ఎన్నికలప్పుడు షరతుల గురించి చెప్పకుండా డిసెంబర్9న రుణమాఫీ చేస్తానని హామీఇచ్చి, నేడు పలు నిబంధనలు చెబుతూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం మంచిపద్ధతి కాదని పేర్కొన్నారు.

అధ్యాపక పోస్టుల మంజూరుపై హర్షం

నారాయణపేట, జూలై 17: పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి కృషితో పేట మెడికల్ కాలేజీకి ప్రభుత్వం 109 అధ్యాపక పోస్టులు మంజూరు చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ సలీం బుధవారం ప్రకటనలో తెలిపారు. రెండ్రోజుల క్రితం మెడికల్ కాలేజీకి పోస్టులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్యారోగ్యశాఖ డైరెక్టర్‌ను కోరారని, ప్రభుత్వం వెంటనే స్పందించి మెడికల్ కళాశాలకు 25 ప్రొఫెసర్, 28 అసోసియేట్ ప్రొఫెసర్, 56 సహాయక ప్రొఫెసర్ మొత్తం 109 పోస్టులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు.

19న అరుణాచలానికి బస్సు

జడ్చర్ల, జూలై 17: అరుణాచలేశ్వర ఆలయానికి ప్రత్యేక బస్సు ఈనెల 19న మహబూబ్‌నగర్ నుంచి బయలుదేరుతుందని వీఎస్‌రావు, బాలస్వామి తెలిపారు. ఈమేరకు బుధవారం పట్టణంలో యాత్ర వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. www.tsrtc onl ine.in వెబ్‌సైట్‌ను లేదా రిజర్వేషన్ కేంద్రాన్ని సంప్రదించాలన్నారు.

చెక్కుల పంపిణీ

జడ్చర్ల, జూలై 17: జడ్చర్ల మండలంతో పాటు మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 60మంది చెక్కులు అందుకున్నారు. కార్యక్రమంలో బాద్మిశివకుమార్, బాద్మి రవిశంకర్, ఉన్నారు.